

అధికారులతో పాటు ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

# మోడల్‌గా కాలేజీ భవనాలు
## - డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త :** సీతాఫల్ మండి ప్రభుత్వ స్కూల్ ప్రాంగణంలో రూ. 29.75 కోట్ల భారీఖర్చుతో ప్రతిపాదిస్తున్న ప్రభుత్వ హైస్కూల్, జూనియర్, డిగ్రీ కాలేజీల నూతన భవన సముదాయాల నిర్మాణాన్ని తెలంగాణలోనే మోడల్‌గా చేపట్లాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ అధికారుల బృందం గురువారం సీతాఫల్‌మండిలో ప్రతిపాదిత ప్రాంగణాన్ని పరిశీలించింది. జిల్లా ప్రధాన ప్లానింగ్ అధికారి డాక్టర్ సురేందర్ నేతృత్వంలో ఇంజనీరింగ్ అధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నా రు. పద్మారావుగౌడ్ ఈ సంర్భంగా వారికి నిర్మాణ తీరుతెన్నులపై దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా భవిష్యత్తు అవసరాలకు కూడా దృష్టిలో ఉంచుకొని భవనాలను, తరగతి గదులు, లేబోరేటరీలు, లైబ్రరీ, ఆడిటోరియం, క్రీడల ప్రాంగణం తదితర అంశాలను ఏర్పాటు చేయాలని పద్మారావుగౌడ్ ఆదేశించారు.

హైదరాబాద్ వార్త



# కన్నుల పండువగా సాగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**నార్సింగి, నవంబర్ 24, ప్రభాతవార్త :** గండిపేట మండలం వట్టినాగులపల్లి వివేకానందనగర్ కాలనీలో కలియుగ ప్రత్యక్ష దైవమైన హరిహర తనయుడు అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అయ్యప్ప భక్తి గీతాలే వినిపించాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య సతీష్ గురుస్వామి కరకమలములచే శాస్త్రోక్తంగా అయ్యప్పస్వామి మహా పడి పూజ వైభవంగా జరిగింది. వందలాది మంది అయ్యప్ప స్వాములు లయబద్ధంగా హరిహర తనయుడిని స్తుతిస్తూ ఆలపించిన భక్తిగీతాలు ఆహుతులను, స్థానిక ప్రజలను భక్తిసాగరంలో ముంచెత్తాయి. తిరుపతయ్య గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజకు నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి, మాజీ ఎంపిటిసి, సీనియర్ టీఆర్ఎస్ నాయకులు గొల్ల నాగేష్ యాదవ్‌లతో పాటు గురుస్వాములు, అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొన్ని మహా పడిపూజ హారతిని కళ్లకు అద్దుకున్నారు. ఈ సందర్భంగా రేఖ, నాగేష్ యాదవ్‌లు మాట్లాడుతూ ఆధునిక యుగంలో సైతం ఆధ్యాత్మికతకు యువత పెద్దపీఠ వేస్తుండడం, మన సంస్కృతి, సాంప్రదాయాలను పాటిస్తుండడం ఆనందంగా ఉందన్నారు. హిందూ సంస్కృతిలోని ప్రతీ పర్వదినం వెనుక ఓ ఆంతర్యం దాగుంటుందని, అది ఈ విశ్వరంలోని మానవాళికి, సర్వ ప్రాణులకు మేలు చేసేదిగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తజనం పాల్గొని కరుణా హృదయుడు శబరిగిరీశుడి కరుణా కటాక్షాలకు పాత్రులయ్యారు.



పూజలో పాల్గొన్న చైర్ పర్సన్ రేఖ, సీనియర్ నేత నాగేష్ యాదవ్

# గొలుసు స్నాచింగ్...

**సరూర్‌నగర్, నవంబర్ 24, ప్రభాతవార్త :** ఓ ఉపాధ్యాయురాలి మెడలో నుండి మూడున్నర తులాల బంగారు గొలుసులను గుర్తు తెలియని దుండగులు తెంపుకొని పారిపోయారు. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం భూపేష్‌గుప్తానగర్ సమీపంలోని శ్రీరమణ కాలనీలో నివసిస్తున్న బడంగ్‌పేట్ జడ్పీహెచ్ఎస్ టీచర్ పెనుగొండ విజయలక్ష్మి (35) గురువారం ఉదయం కొబ్బరికాయ కోసం కిరాణా షాపుకు తన ద్విచక్ర వాహనంపై వెళ్ళి తిరిగి ఇంటి వద్దకు రాగానే అక్కడ కాపు కాసిన గుర్తు తెలియని ఇద్దరు నిందితులు ఆమె మెడలోని బంగారు మంగళసూత్రంతో ఉన్న గొలుసులను తెంపుకొని పారిపోయారు. ఈ మేరకు బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మతిస్థిమితంలేని తమ్ముడి చేతిలో అన్న మృతి

**చాంద్రాయణగుట్ట, నవంబరు 24, ప్రభాతవార్త :** మానసిక స్థితి సరిగ్గాలేని ఓ యువకుడు సొంత అన్నపై చేయి చేసుకొని బండరాయితో కొట్టి హత్య చేసిన సంఘటన చాంద్రాయణగుట్ట పోలీస్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... చాంద్రాయణగుట్ట ఇంద్రానగర్ ప్రాంతానికి చెందిన గుమ్మడి ఆంజనేయులు(35), గుమ్మడి సురేష్(30) అన్నతమ్ముళ్ళు, ఆంజనేయులుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సురేష్‌కు మానసిక స్థితి సరిగ్గా లేకపోవడంతో కొన్ని రోజుల క్రితం ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్ళిపోయాడు. ఈ నెల 23వ తేది బుధవారం తిరిగి ఇంటికి వచ్చిన సురేష్ ఆంజనేయులు భార్యను రాయితో కొట్టాడు. ఇది గమనించిన ఆంజనేయులు చాంద్రాయణగుట్ట పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సురేష్‌ను స్టేషన్‌కు రావాలని పిలవగా వెళ్ళకపోవడంతో గురువారం ఉదయం ఆంజనేయులు తమ్ముడు సురేష్‌ను పోలీస్టేషన్‌కు వెళ్ళాలని మందలించాడు. కోపోద్రిక్తుడైన సురేష్ ఆంజనేయులుపై చేయి చేసుకోగా కిందపడి పోయాడు. పక్కనే ఉన్న బండరాయిని తీసుకొని ఆంజనేయులు తలపై మోదాడు. తీవ్ర గాయాలైన ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న చాంద్రాయణగుట్ట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్‌లో రద్దీ తగ్గించేందుకు ట్రాఫిక్ మళ్లింపు
## - జాయింట్ కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్ 45, జర్నలిస్టు కాలనీ మార్గంలో ట్రాఫిక్ తగ్గించడానికి ..కొన్ని ట్రాఫిక్ మళ్ళింపులు చేశామని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఈమేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం నుంచి వారం రోజులపాటు ట్రయల్‌రన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈక్రమంలో వాహనదారులందరూ తమకు సహకరించాలని కోరారు. ట్రయల్ రన్ నిర్వహించిన తర్వాత ట్రాఫిక్ ఇబ్బందులు తమ దృష్టికి వస్తే మార్పులు చేస్తామన్నారు. 8ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను గుర్తించి వాహనాల మళ్లింపు చేశామని వెల్లడించారు. ఎక్కువగా జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్ 45 ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని గమనించామని అన్నారు. ఔటర్ రింగ్‌రోడ్‌నుంచి వచ్చే వాహనాలను రోడ్‌నెంబర్ 45 వైపు సులభంగా చేరుకునే విధంగా నూతన ఫ్లైఓవర్లు ఏర్పాటు చేశామని రంగనాథ్ వెల్లడించారు.

# ఘనంగా ఇరిసెట్ వార్షికోత్సవ వేడుకలు

**తార్నాక, నవంబర్ 24, ప్రభాతవార్త :** సికింద్రాబాద్‌లోని ఇరిసెట్ (ఇండియన్ రైల్వేస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్స్) వార్షికోత్సవ వేడుకలు గురువా రం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా రైల్వే బోర్డు మెంబర్ ఆర్.కె. మంగ్లా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఇరిసెట్‌లో కొత్త టెక్నాలజీతో శిక్షణ నిస్తున్నారని పేర్కొన్నారు. కమ్యూనికేషన్, సిగ్నలింగ్‌లో కొత్త టెక్నాలజీతో శిక్షణ నిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ ఇరిసెట్ 64 సంవత్సరాలుగా సుమారు లక్ష మందికి శిక్షణ ఇచ్చిన సంస్థగా పేరుగాంచిందన్నారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో ఇక్కడ శిక్షణ ఇస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు రైల్వే అధికారులు పాల్గొన్నారు.



వేడుకలను ప్రారంభిస్తున్న రైల్వే బోర్డు మెంబర్ ఆర్.కె. మంగ్లా, జీఎం అరుణ్‌కుమార్ జైన్

# విజేతలకు బహుమతుల ప్రదానం

**శామీర్‌పేట, నవంబరు 24, ప్రభాతవార్త :** సంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొమ్మరాసిపేట్‌లోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. గురువారం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోటీలు, బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్, నీతి కథలు, కవితలు, దేశభక్తి గీతాలు, డిబేట్ పలు పోటీలను విద్యార్థులకు సంపర ఫౌండేషన్ వారు నిర్వహించారు. సంపర శేషమ్మ జయం తిని పురస్కరించుకుని సంపర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎస్ఎన్ఎస్ఆర్ శేఖర్ విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రతి వ్యక్తి జీవితలంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని, తల్లిదం డ్రులను గౌరవించాలని విద్యార్థులకు శేఖర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ప్రధానో పాధ్యాయులు ఎం.నర్సింగ్‌రావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్, ప్రశాంతి, ఉపాధ్యాయులు రాజు, కృష్ణ, ప్రసాదరావు, మహాలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న వి.ఎస్.బోస్

# యాదగిరిగుట్టలో ఎఐటియుసి రాష్ట్ర మహా సభలు 27న ప్రారంభం

**సైఫాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త :** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలు ఈ నెల 27వ తేదీ నుంచి మూడు రోజులపాటు యాదగిరిగుట్టలో జరుగుతాయని యూనియన్ ప్రకటించింది. ఈ మేరకు గురువారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాల్‌రాజ్, వి.ఎస్.బోస్ మాట్లాడుతూ 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు 10 వేల మంది కార్మికులతో మహాప్రదర్శన సన్నిధి హోటల్ నుంచి ఆర్టీసీ డిపోవరకు కొనసాగుతుందని, అనంతరం బహిరంగసభ కొనసాగుతుందని, ఈ సభలో ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్‌కౌర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. 28, 29 తేదీలలో లక్షలాది మంది కార్మికులకుప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతినిధుల సమావేశాలు జరుగుతాయని ఈ సమావేశాల్లో 40 ముఖ్యమైన తీర్మానాలను ప్రవేశపెట్టి చర్చించడం జరుగుతుందని చెప్పారు. కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి వారిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 25 వేలు చెల్లించాలని, షెడ్యూల్డ్ 5 పరిశ్రమలలో విడుదల చేసిన 5 జివోల అమలు కోరకు అన్ని షెడ్యూల్డ్ పరిశ్రమలలో కనీస వేతనాలు పెంచాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, వాటి ఆస్తుల అమ్మకంపై నిషేదం విధించాలని, ఆశా, అంగన్‌వాడి, మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, నెలకు పెన్షన్ 10 వేలు చెల్లించాలని, అసంఘటిత కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలని అలాగే ఇతర డిమాండ్లపై చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఈ మహా సభలలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం.డి.యూసఫ్, రాష్ట్ర కోశాధికారి పి.ప్రేమ్‌పావని, కార్యదర్శులు ఎం.నర్సింహా, బతి.వెంకటేశం, నందూరి కరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# చలి దూకుడు...

## ముసురుతున్న వ్యాధులు
## జలుబు, దగ్గు ఇతర వ్యాధులతో ఆసుపత్రుల బాట
## రోగులతో కిక్కిరిసిపోతున్న దవాఖానాలు
## చలికాలంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నడాక్టర్లు



**హైదరాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త :** వారం రోజులుగా జలుబు, దగ్గు, ఆస్తమా, ఊపిరితిత్తుల వ్యాధులు, న్యూమోనియా, చలి జ్వరాలు, తల,నరాలు కీళ్ల నొప్పులతో బాధపడుతూ వందలమంది రోగులు ఆసుపత్రుల బాటపడతున్నారు. ఇటీవ చలితీవ్రత ఎక్కువ కావడం చాలామంది వ్యాధుల బారిన పడుతున్నారు. రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్నవారు దీర్ఘకాలిక వ్యాధులు, రక్తపోటు, మధుమోహం, ఆస్తమా,జలుబు నరాల బలహీనతతో బాధపడుతున్న వారు చలితీవ్రతకు తట్టుకోలేక పోతున్నారు. ఈ కాలంలో జాగ్రత్తలు తీసుకోకపోతే దీర్ఘకాలిక వ్యాధులు లేనివారు సైతం జబ్బులపాలు అయ్యే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వేసవిలో తీసకునేంత నీరు చలికాలంలో తీసుకోకపోవడం వల్ల కూడా శరీరానికి కావాల్సినంత నీరు అందరక సమస్యలు వస్తాయి. కరోనా సమయంలో శ్వాసస మస్యతో బాధపడిన వారికి చలికాలంలో మరింత ఎక్కువయ్యే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కరోనా సమయంలో మాస్కులు ధరించడం వల్ల కరోనా తప్ప మిగిలిన ఏజబ్బులు రాలేదు. మాస్కులను వదిలేయడం వల్ల ఇటీవల కరోనా తప్పా అన్ని జబ్బులు వస్తున్నాయని వైద్యులు అంటున్నారు. ఆస్తమా అనగా శ్వాస ఆడకపోవడం.దుమ్ము దూళి, జంతుల చర్మం, ఫంగస్‌తో అలర్జీలు ఆస్తమా సమస్యలను ఎక్కువ చేస్తాయి. చెవి మూసుకుపోవడం, దురదతోపాటు నొప్పి, అజీర్ణం సమస్యలు కూడా ఎక్కువగా వస్తాయి. అధికచలి తో చెవిలో ఇన్ఫెక్షన్ వచేచ అవకాశాలు ఎక్కువ. శీతాకాలంలో శరీరం చల్లబడటం వల్ల గట్టిగా మారి రక్తప్రసరణ తక్కువగా ఉంటుంది. కీల్ల నొప్పులతో బాధపడే వారికి ఈకాలంలో మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. చలిగాలి, పొడి వాతావరణం కారణంగా పెదవులు పొడిబారడం జరుగుతుంది.

**వెచ్చదనమిచ్చే దస్తులు మేలు :** శరీరానికి వెచ్చగా ఉంచే దుస్తులు వేసుకోవాలి. ఉన్నితో చేసిన దుస్తులు మంచివి. కాటన్, ఉలేన్‌కోట్లు వాడాలి. కాళ్లకు సాక్సులు, షూధరించినట్లుయితే మంచింది. చేతులకు తొడుగుల ధరించాలి. బయటకు వెళ్ళినప్పుడు కళ్లకు నేరుగా చల్లగాలి తగలకుండా అద్దాలు ధరించాలి. జాకెట్లే, స్వెటర్లు, మఫ్లర్లు, స్కార్ఫ్లు ఉపయోగిస్తే మంచింది.

**పిల్లల విషయంలో జాగ్రత్తలు అవసరం :** చలికాలంలో చిన్నారులకు రకరకాల ఇన్ఫెక్షన్లు వస్తాయి. దీనికి తోడు పిల్లలు ఆహారం తీసుకోవడానికి అంతగా ఇష్టపడరు. ఫలితంగా అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంది. ఈకాలంలో వారిలో రోగనిరోధకశక్తి కోసం డ్రైఫ్రూట్ ఇవ్వడం మేలు చేస్తుందని వైద్యులు అంటున్నారు. ప్రతిరోజు నానబెట్టిన బాదం పప్పు ఇవ్వడం వల్ల రక్తంలో మిమోగ్లోబిన్ స్థాయిని పెంచి కొలెస్ట్రాలు నియంత్రణలో ఉంచుతుందని, మానసిక, శరీరక వికాసం మెరుగుపడుతుందని సూచిస్తున్నారు. వాల్‌నట్స్ ఇవ్వడం వల్ల కాల్షియం, మాంగనీస్ పొటాషియం, ఇతర విటమిన్లు శరీరానికి లభిస్తాయి. ఒమేగా -3ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. వాల్‌నట్స్ శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. పిస్తా ఇవ్వడం శరీరానికి మేలు చేస్తుంది.

**ఈ జాగ్రత్తలు పాటించాలి :** చలితీవ్రత రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశమున్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్త పడాలని, సూర్యోదయం తర్వాతే ఇంట్లో నుంచి బయటకు రావాలని వైద్యులు సూచిస్తున్నారు. గోరవెచ్చని నీరు తాగాలని బలమైన రోగనిరోధక శక్తి కోసం సూర్యోదయం తర్వాత ఉదయం 8గంటలకు వచ్చే లేలేత సూర్యకరిణాల ఎండలో నిల్చోడం వల్ల డివిటమిన్ విస్తుంది. క్రమం తప్పకుండా వ్యాయామం యోగాసనాలు చేయాలని సూచిస్తున్నారు. అలాగే బయటి ఆహారం జోలికి వెళ్లకుండా ఇంట్లోనే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవాలని జొన్నలను గడక, రోటి అన్నం రూపంలో తీసుకోవాలని దీంతో శరీరంలో కావాల్సినంత కాల్షియం లభిస్తుందని కండరాలు బిగుసుపోకుండా వాటికదలికలు చక్కగా ఉంటాయని తెలుపుతున్నారు. అలాగే చిలగడ దుంపలు తినడం వల్ల జీర్ణసమస్యలురావు. శ్వాససమస్యల నుంచి బయటపడేందుకు దానిమ్మపండ్లు తీసుకోవాలి. ఆహారంలో అల్లం ఉండేలా చూసుకోవాల.ఇ తులసి ఆకులను వేడినీటిలో వేసుకుని తాగడం వల్ల జలుబు సమస్య నుంచి బయటపడొచ్చని సూచిస్తున్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయం



బంజారాహిల్స్‌లోని శ్రీరామ్‌నగర్‌లో మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాలు, బస్తీ దావాఖానా పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్

**యూసుఫ్‌గూడ, నవంబర్ 24, ప్రభాతవార్త :** పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. గురువారం ఖైరతాబాద్ నియోజకవర్గ పరిదిలోని బంజారాహిల్స్‌లోని శ్రీరామ్‌నగర్‌లో 2కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించే మల్టి పర్పస్ కమ్యూనిటీ హాల్ బస్తీ దవాఖానా భవనం నిర్మాణ పనులను మంత్రి తలసాని ఎమ్మెల్యే దానం నాగేందర్ , మేయర్ విజయలక్ష్మిలతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీరామ్‌నగర్‌లోని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతనంగా నిర్మించే భవనంలో ఫంక్షన్ హాల్ బస్తీ దవాఖాన మాత్రమే కాకుండా, అంగన్‌వాడి కేంద్రం కూడా ఉండేలా చూడాలని ప్లే గ్రౌండ్‌ను కూడా అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గడిచిన 40,50సంవత్సరాల నుండి కాలనీ ప్రజలు తమ అవసరాల కోసం అభివృద్ధి పనులు చేపట్టాలని కోరితే ఎవరు పట్టించుకోలేదన్నారు.స్థానిక కార్పోరేటర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్‌ల కృషితో అభివృద్ధి పనులు మంజూరైనాయని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. నిరుపేదలు అధికంగా నివసించే బస్తీలలో అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు, వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ శాఖమంత్రి కేటీఆర్ గారి ప్రత్యేక శ్రద్ధతో హైదరాబాద్ నగరంలో రోడ్ల నిర్మాణం, అభివృద్ధి, ఫ్లైవర్లు, అండర్‌పాస్‌లు వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. పెళ్ళిళ్ల ఇతర శుభకార్యాలు జరుపుకోవడం పేదలకు పెను ఆర్థికభారం అవుతుందని అందుకోసమే ప్రభుత్వం మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్స్‌ను నిర్మించి అతి తక్కువ అద్దెకు అందిస్తున్నట్లు తెలిపారు. ఖైరతాబాద్ నియోజకవర్గం పరిదిలోని బిఎస్ మక్తా, దీనదయాల్ నగర్, గౌరీ శంకర్ నగర్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ తదితర ప్రాంతాల్లో మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్స్ మంజూరైనాయని, త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి నిదులు ముఖ్యం కాదని... ప్రజల సమస్యల పరిష్కారం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ రవి కిరణ్, డిసి రజనీకాంత్ రెడ్డి, ఈఈ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి సమయాల్లో ఆవులను దొంగిలించిన ముఠా అరెస్టు

**నాచారం, నవంబర్ 24, ప్రభాతవార్త :** రాత్రి సమయాలల్లో ఆవులను దొంగిలిస్తున్న ముఠాను నాచారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు నాచారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను మల్కాజిగిరి ఏసీపీ నరేష్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్ వెల్లడించారు. నాచారంకు చెందిన వెంకట్‌రెడ్డి తాను ఇంటి వద్ద కట్టేసిన ఐదు ఆవులు దొంగతనానికి గురైనట్లు ఈ నెల 15న ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు సీసీ కెమెరాల ఆదారంగా నిందితులైన ఐదుగురిని అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి రూ. 1లక్ష 25వేల నగదు, వింగర్ వాహనాన్ని స్వాదీనం చేసుకున్నారు. బహదూర్‌పురా కిషన్‌భాగ్‌కు చెందిన మహ్మద్ ఆయూబ్(60), చాంద్రాయన గుట్టకు చెందిన మహ్మద్ అయూబ్ ఖురేష్(34), ఇదే ప్రాంతానికి చెందిన ఎండి.రఫీక్(50), ఎండి. సద్దాం ఖురేషి(33)బహదూర్‌పురకు చెందిన మహ్మద్ బాబా(40) ఓ ముఠాగా ఏర్పాడ్డారు. రాత్రి సమయాలల్లో రోడ్లపై తిరుగుతున్న ఆవులు, దూడలను, ఇండ్ల ముందు కట్టేసిన ఆవులను లక్ష్యంగా చేసుకొని వాటిని దొంగిలించి వింగర్ వాహనంలోకి ఎక్కించేవారు. వాటిని బంజారా హిల్స్‌లోని ఇమ్రాన్‌నగర్‌లో ఉన్న కబేళాకు తరలించి గోవులను వదించేవారు. ఆ మాంసాన్ని ఆయా షాపులల్లో విక్రయించి జల్సాలకు పాల్పడుతున్నారు. ఈ తరహాలో 29 ఆవులు, పశువులను దొంగిలించారు. 8పోలీస్ స్టేషన్ల పరిధిలల్లో వీరు ఈ తరహా నేరాలకు పాల్పడ్డారు. నాచారంకు చెందిన వెంకట్‌రెడ్డి తన ఆవులు చోరికి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు చాకచక్యంగా నిందితులైన ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును చేదించడంలో నాచారం ఎస్సైలు బి.నాగరాజు, పి.గంగాధర్‌రెడ్డి, పోలీసులు నరసింహారావు, యు.ఎస్. ప్రసన్నకుమార్, బి.రోహిత్ తధితరులు కీలకంగా వ్యవహరించడంతో ఏసీపీ వారికి అభినందించారు.




నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ నరేష్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్

## రైతు సమస్యలపై ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా

**పేట్‌బషీరాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త :** ధరణి పోర్టల్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని టీపీసిసి ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ పోరుబాట కొనసాగిస్తుందని, నేడు రైతాంగం ధరణి పోర్టల్, రుణమాఫీ, రైతు భీమా, రైతుబంధు, పోడుభూముల భాదితుల సమస్యలపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం ధరణి పోర్టల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశిల్దార్ సంజయ్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జేమ్స్ శివా రెడ్డి, చాంద్‌పాషా, జెస్సీ పాల్, దమ్మని శ్రవణ్‌కుమార్, కాంగ్రెస్ శ్రేణులు, మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు.



ఎమ్మార్వో సంజీవరావుకు వినతి పత్రం అందజేస్తున్న టీపిసీసి అధికార ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

**జీడిమెట్ల, నవంబర్ 24 ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి సూరారంకాలనీ దయానందర్‌నగర్‌లో సియోన్ చర్చ్‌లంచ్ కార్యక్రమంలో గురువారం కార్పొరేటర్ హేమలతారెడ్డి తనయుడు సోమశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్ ప్రజలు మాపై ఏర్పరుచుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, ప్రతి కాలనీ, బస్తీలను అభివృద్ధి చేస్తామన్నారు. సుభాష్‌నగర్‌లో క్రైస్తవులకు సమాధుల తోట నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌ప్రధానకార్యదర్శి శివాజీ, కాలనీ చర్చిపాస్టర్ ఆంధ్రయ్య, సత్యనారాయణ, అగస్టీన్ తదితరులు పాల్గొన్నారు.



సోమశేఖర్‌రెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న పాస్టర్లు

## చినరాయుని చెరువు మురికి నీరు మళ్ళింపు

**అల్వాల్, నవంబరు 24, ప్రభాతవవార్త :** చినరాయుని చెరువులోకి మురికి నీరు చేరకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనున్నామని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఇరిగేషన్ డిఇ పవన్ ఎఇ పృధ్వితో కలిసి కార్పొరేటర్ చినరాయుని చెరువును పరిశీలించడం జరిగింది. చెరువులో కలుస్తున్న మురికి నీరు మళ్ళింపు ప్రక్రియకు సంబంధించి నిధులు మంజూరైన నేపథ్యంతో అధికారులు కార్పొరేటర్ పర్యటించారు. చినరాయుని చెరువు మొత్కుల కుంటలను మురికి నీరు నుంచి రక్షణ కలగనున్నది. ఎగువ ప్రాంతాలు కాలనీ బస్తీలు నుంచి మురికి మొత్కుల కుంట అక్కడ నుంచి కొత్త చెరువు ఆపై చినరాయుని చెరువులో కలుస్తోంది. చెరువులు మురికి కూపాలుగా మారిన నేపథ్యంలో అధికార యంత్రాంగం చర్యలు అభినందనీయమని చెప్పాలి. మురికి నీటిని ఎలా మళ్ళించాలనే దానిపై ప్రణాళికలు రూపొందించనున్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహాయ సహకారాలుతో దశాబ్దాలు కాలంగా ఉన్న సమస్యకు త్వరలోనే పరిష్కారం లభించనున్నదని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీలకు చెందిన ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ నేతలు కవిత బబిత అరవింద్ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి : కావ్యరెడ్డి

**కంటోన్మెంట్, నవంబర్ 24, ప్రభాతవార్త :** మహిళలు వంటింటికే పరిమితం కాకుండా వివిధ కోర్సులలో శిక్షణ పొంది మరికొందరికి ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని ఏ.బి.పి.ఫౌండేషన్ చైర్పర్సన్ జి.కావ్యరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈస్ట్ మారేడ్‌పల్లిలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో వివిధ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు గురువారం మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికతో కలిసి కావ్యరెడ్డిల చేతుల మీదుగా ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ మహిళలను చైతన్యపర్చేందుకు కార్పోరేటర్ కొంతం దీపిక సహాయ సహకారాలతో వృత్తి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి ఉచిత శిక్షణ ఇచ్చి ప్రయోజకులుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు.



## సీఎం సహాయ నిధితో కార్పొరేట్ వైద్యం పొందుతున్న నిరుపేదలు

**నార్సింగి, నవంబర్ 24, ప్రభాతవార్త :** సీఎం సహాయ నిధితో నిరుపేదలు కార్పోరేట్ వైద్యంను పొందుతున్నారని చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ఒకటో వార్డు విద్యానగర్ ఫేజ్-2కు చెందిన శివకోటి వైద్య చికిత్స కొసం రూ.2లక్షల ఎల్‌ఓసిని డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్‌లతో కలిసి ఎంపి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య పాలనలో పెద్ద జబ్బులు వస్తే నిరుపేదలు దేవుడిపై భారం వేసి బాధపడుతూ ఉండే వారని, స్వరాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ అర్హులందరికి సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందించి నిరుపేదల ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. గతంలో ఉన్న నిధిని రెట్టింపు చేసి నిరుపేదలందరికి కార్పోరేట్ వైద్యం అందించాలని, సకాలంలో అత్యవసర చికిత్సలు అందించాలని సీఎం ఆదేశించారన్నారు. హరీష్‌రావ్ ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత సర్కారు దవాఖానాలలో మెరుగైన వైద్యం అందుతుందన్నారు. నిధులను పెంచి అత్యాధునిక పరికరాలు కొని అందుబాటులో ఉంచుతున్నారని, అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు సైతం మిషనరీలు అందించారన్నారు. బస్తీ దవాఖానాలు నిరుపేదలకు చాలా ఉపయుక్తంగా మారాయన్నారు. అనారోగ్యంతో ఒక్కరు కూడా మరణించకూడదన్న పట్టుదలతో వైద్య విభాగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని ఎంపి రంజిత్‌రెడ్డి వివరించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి సీఎం సహాయ నిధికింద డబ్బులు మంజూరు చేయిస్తున్నామని వివరించారు.



ఎల్‌ఓసిని అందజేస్తున్న ఎంపి రంజిత్‌రెడ్డి

## వైభవోపేతంగా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 97వ జయంతి వేడుకలు

**రవీంద్రభారతి, నవంబరు 24, ప్రభాతవార్త :** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 97వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ గాయకుడు, స్వరసమ్రాట్ డా. టి.శరత్‌చంద్ర సారథ్యంలో ప్రముఖ న్యూరో సర్జన్ డా. బి.దిబ్బలరావు నేతృత్వంలో సత్యసాయి పద్యమాల... ఘంటసాల స్వరహేల శీర్షికన శరత్‌చంద్ర, శివరమ్య, లక్ష్మీరమలు సత్యసాయిబాబాపై సనాతన సారథి నుండి 18 పద్యాలు, ఘంటసాల ఆలపించిన భక్తిగీతాలను సుమధురంగా గానంచేసి భక్తిరసాన్ని పండించి ఆధ్యాత్మిక శోభను వెదజల్లుతూ స్వరనీరాజనం సమర్పించారు. పి.జగదీశ్వర్, డా. కె.రాంబాబులు శ్రీసత్యసాయిబాబా లీలలపై ప్రత్యేక ప్రసంగం కావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగేష్ భీమపాక, విశిష్ట అతిథులు డా. కె.వి.కృష్ణకుమారి, డి.దాము, శరత్‌చంద్ర తదితరులతో కలిసి శ్రీసత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతిప్రకాసనం చేసి పుష్పాంజలి సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించి, ధరణి థియేటర్ చానల్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు.

## సీసీ రోడ్డుపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్‌బ్రేకర్లు

**చిక్కడపల్లి, నవంబరు 24, ప్రభాతవార్త :** గాంధీనగర్ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డుపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ ఆదేశాల మేరకు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. గురువారం కార్పొరేటర్ సూచనలమేరకు నగర బిజెపి నేత ఎ.వినయ్‌కుమార్ స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఏర్పాటు చేయన్ను స్పీడ్ బ్రేకర్ల పనులను వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పి.నర్సింగరావు, ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేశ్, ఆనంద్‌రావు, కృష్ణ, సాయిసంతోష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్, స్థానికులు మురళీ, రవి, ఆచారి తదితరులు పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న నగర బిజెపి నేత వినయ్‌కుమార్

## అయ్యప్ప మహాపడిపూజలో పాల్గొనాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

**నిజాంపేట్, నవంబర్ 24, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్ గురువారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌ను తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వాములు ఈనెల 26న స్ప్రింగ్‌వాలీ, 28న ఆర్‌జికే వద్ద నిర్వహించనున్న అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొనాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ సురేష్‌రెడ్డి, నాయకులు చందు, జగన్, ఆనంద్ పాల్గొన్నారు.



కెపి వివేకానంద్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ధన్‌రాజ్‌యాదవ్

## తెలంగాణ కళాకారిణి పద్మావతికి రాష్ట్రపతి ముర్ము జాతీయ పురస్కారం

**రవీంద్రభారతి, నవంబరు 24, ప్రభాతవార్త :** కేంద్ర సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్‌శాఖ అందించే ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారాన్ని డిసెంబరు 3న న్యూఢిల్లీలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతు లమీదుగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ దివ్యాంగ నృత్య కళాకారిణి డా. పి.పద్మావతికి అందించనున్నారు. ఈ సం వత్సరం కళా సేవారంగాలకు గాను సర్వశ్రేష్ఠ్ దివ్యాంగన్ జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా పద్మావతి ఇన్‌స్టిట్యూట్ ఫర్ దివ్యాంగ్స్ పేరున ఒక సంస్థను స్థాపించి మాతృదినోత్సవం, మహిళా దినోత్సవం, పూలే తదితర ప్రముఖులు, సేవామూర్తుల జయంతులను పురస్కరించుకొని కళా, వివిధరంగాల్లో దివ్యాంగులను, దివ్యాంగ కళాకారులను వివిధ పురస్కారాలతో ప్రోత్సహిస్తున్న ప్రముఖ కళాకారిణి పద్మావతి ఇప్పటికే 2009లో కళారంగంలో, 2010లో స్త్రీశక్తి విభాగంలో జాతీయ పురస్కారాలు అందుకున్నారు. మూడవసారి జాతీయ పుర స్కారం అందుకోనుండడం తెలంగాణతోపాటు యావత్ తెలుగుజాతికే గర్వకారణం.



పురస్కారం అందుకోనున్న డా. పి.పద్మావతి

## సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో ప్లేస్మెంట్ డ్రైవ్

**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 24, ప్రభాతవార్త :** సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో ప్రముఖ ఎం.ఎన్.సి కంపెనీలతో పాటు వివిధ కంపెనీల నిపుణులతో సంఘమిత్ర డిగ్రీ కాలేజ్ వేదికగా గురువారం ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. దాదాపుగా 300కుపైగా విద్యార్థులు ఈ కంపెనీల ఇంటర్వ్యూలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం డైరెక్టర్ డాక్టర్ కొరదాల నరేష్ తన ఆనందాన్ని వ్యక్తపరుస్తూ విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న సంఘమిత్ర డిగ్రీ కాలేజ్ యాజమాన్యం సిబ్బందిని అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతగానో కృషి చేస్తూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఏ కళాశాలలో కూడా లేనివిధంగా ఎన్.ఎం.సి క ంపెనీల ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నందుకు తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర డిగ్రీ కళాశాల యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లుగీత కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

### మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న నర్సాగౌడ్, సిద్దిరాములుగౌడ్ తదితరులు

**హైదరాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి పూర్తిస్థాయి పాలకవర్గాన్ని నియమించాలని మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సంఘం జాతీయ కార్యాలయంలో సెక్రటరీ జనరల్ రాగుల సిద్దిరాములుగౌడ్ అధ్యక్షతన మోకుదెబ్బ పొలిటిబ్యూరో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా 33జిల్లాలు ఇంచార్జ్‌లను నియమించారు. ఈసందర్భంగా జాతీయ అధ్యక్షులు నర్సాగౌడ్ మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన 5వేలకోట్ల నిధులు కేటాయించాలనానరు. అలాగే కోకపేటలో గౌడ ఆత్మగౌరవభవనం పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. అంతేకాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం గీతకార్మికులకు వెంటనే ద్విచక్రవాహనాలు పంపిణీ చేయాలన్నారు. అలాగే గతంలో ఇచ్చిన గీతకార్మిక సొసైటీల భూముల రక్షణకు చట్టం తేవాలన్నారు. గౌడకులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై అందరూ ఐక్యంగా పోరాడితే సమస్యలు పరిష్కారం అవుతాయని నర్సాగౌడ్ పిలుపునిచ్చారు. ఈసమావేశంలో పొలిటిబ్యూరోసభ్యులు కొండాపురం బాలరాజుగౌడ్, ముత్యం నర్సింహులు, బాలసాని సురేష్‌గౌడ్, పల్లె ఉపేందర్‌గౌడ్, బాలేషం గౌడ్, సంజీవ్‌గౌడ్, చాంది శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### - ఎమ్మెల్సీ కవితను కలిసిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా

**చిక్కడపల్లి, నవంబరు 24, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో 12శాతం అత్యధిక జనాభా గల మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనక రాజ్ కోరారు. ఈ మేరకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తెలంగాణ మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు కొక్కెర భూమన్న, రాష్ట్ర అధ్యక్షుడు మర్మముల మల్లేష్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈదునూరి యాకయ్య, కృష్ణమూర్తి, అఖిలభారత అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు ప్రభాకర్, రాష్ట్ర నాయకులు బాలనరసింహ్, జె.శ్రీనివాస్, అక్కనపల్లి శ్రీను తదితరులు కలిశారు. హైదరాబాద్‌లో ఆత్మగౌరవ మాదిగ భవనాన్ని నిర్మించాలని, ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రైవేట్‌రంగంలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించాలని, అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి వర్గీకరణ చట్టబద్దత కల్పించేలా వత్తిడి తేవాలని కోరారు.



## అనిల్‌కిషోర్ మృతికి సంతాపం

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త :** బిజెపి హిమాయత్‌నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి అక్షత్ జైస్వాల్ తండ్రి సామాజిక కార్యకర్త అనిల్‌కిషోర్‌జైస్వాల్ ఇటీవల మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, స్థానిక కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ గురువారం వారి నివాసానికి వెళ్ళి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. అనిల్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



నివాళులు అర్పిస్తున్న బండారు, మహాలక్ష్మీ

## మహాపడిపూజకు వడ్డేపల్లిని ఆహ్వానించిన తత్వమసి సేవా సమాజం

**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 24, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లాలో డిసెంబర్ మూడవ తేదీన జరిగే 18పడులతో మహాపడిపూజ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావును తత్వమసి సేవా సమాజం సభ్యులు గురువారం ఆహ్వానించారు. ఘట్కేసర్‌లోని చౌదరిగూడా గ్రామ పంచాయితీ నారపల్లి వద్ద జరిగే 18 పడులతో కూడిన మహ పడిపూజలో పాల్గొనాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తత్వమసి సేవా సమాజం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మహాపడిపూజ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాజేశ్వరరావు



డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరుతున్న సంజీవ ముదిరాజ్

## టీఆర్ఎస్‌లో చేరికలు

**సికింద్రాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త :** బౌద్ధనగర్ ప్రాంతానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు సంజీవ్ ముదిరాజ్ టీఆర్ఎస్‌లో చేరారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సమక్షంలో సీతాఫల్‌మండిలోని క్యాంపు కార్యాలయంలో పలువురు కార్యాకర్తలతో పాటు టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల నుంచి తమకు మంచి ఆధరణ లభించడం ఆనందాన్ని కలిగిస్తోందని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా తాము పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తీగుళ్ల కిషోర్‌కుమార్ గౌడ్, శేఖర్, సుంకురాం చందర్ ఇతర నేతలు పాల్గొన్నారు.

## ఫెనాల్టీ బిల్లులను మాఫీ చేయండి

### - జలమండలి అధికారికి చంద్రారెడ్డి విజ్ఞప్తి

**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 24, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్‌కు చెందిన పలువురు నివాసితులకు వాటర్ మీటర్లు లేని కారణంగా గతంలో పెద్దమొత్తంలో విధించిన ఫెనాల్టీ బిల్లులను మాఫీ చేయాలని బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి గురువారం జలమండలి డిప్యూటి జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లను కలిసి వినతిపత్రం అందజేశారు. పేద, మధ్య తరగతి వారిని దృష్టిలో పెట్టుకుని ఫెనాల్టీపడ్డ 48మంది బిల్లులను మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మేనేజర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న చంద్రారెడ్డి

## ట్రాఫిక్ నిబంధనలను పాటించనివారిపై చట్టపరంగా చర్యలు

### - ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నానూనాయక్

**చిక్కడపల్లి, నవంబరు 24, ప్రభాతవార్త :** ట్రాఫిక్ నిబంధనలను పాటించనివారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టన్ నానూ నాయక్ హెచ్చరించారు. చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో గోల్కొండ చౌరస్తా తదితర ప్రాంతాలలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నానూనాయక్ మాట్లాడుతూ ప్రమాదాలు తగ్గించాలనే సంకల్పంతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, రాంగ్‌రూట్ వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు ఎం.వెంకట కిషన్, కె.సుబ్బారావు, ఎం.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహనలో మాట్లాడుతున్న నానూనాయక్

## 'కవిశేఖరుడు' పానుగంటి లక్ష్మినరసింహారావు

**చిక్కడపల్లి, నవంబరు 24, ప్రభాతవార్త :** 'కవిశేఖరుడు' ప్రముఖ సాహితీవేత్త పానుగంటి లక్ష్మినరసింహారావు అని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. గురువారం ఎందరోమహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ప్రముఖ సాహితీవేత్త పానుగంటి లక్ష్మీనరసింహారావు జయంతి సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త తంగిరాల చక్రవర్తి, ప్రముఖ కవి శశిబాల, సంగీత విద్వాంసురాలు శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ అభినవ కాళిదాసుగా, ఆంధ్ర షేక్స్‌స్పియర్‌గా, ఆంధ్ర అడిసన్‌గా బిరుదులు పొందారన్నారు. పానుగంటి లక్ష్మినరసింహారావు నాటక రచయితకంటే ఆయన రచించిన సాక్షి వ్యాసాలు తెలుగు సాహిత్యానికి అనేక అమూల్యాభరణాలు అందించారని అన్నారు. పానుగంటి సున్నిత హాస్యరచనల్లో మేటి అని, ఆయన సాక్షి వ్యాసాలు నాటి సామాజిక రాజకీయ వ్యవస్థలపై అధిక్షేపంతో కూడి ఉంటాయన్నారు. వ్యగ్యరచనలో అందెవేసిన చెయ్యి పానుగంటి వారిదని, పానుగంటిలో సహజంగా ఉన్న పాండిత్యం, అటు పద్యకావ్యాలను, ఇటు నాటకాలను, వచనంలోనూ రచనలను చేయించిందన్నారు. పానుగంటి నాటకాలను వీరవానరం సంస్థానమే తొలిగా ముద్రించిందన్నారు.



పానుగంటి లక్ష్మీనరసింహారావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్ తదితరులు

## పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

**యూసుఫ్‌గూడ, నవంబర్ 24, ప్రభాతవార్త :** ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరుగు తుందని టీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ అన్నారు. గురువారం రహ మత్‌నగర్ డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్ బస్తీలో రూ.4 లక్షల వ్యయంతో స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డితో కలిసి మంచినీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఓంనగర్‌లో రూ.8 లక్షలతో శివరేజ్ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎమ్ వాహబ్ మేనేజర్ రాజేందర్, డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు మన్సూర్, ప్రధాన కార్యదర్శులు సుబ్బరాజు, సింగారి శ్రీనివాస్, నాయకు టలు నాగరాజు, శరీఫ్, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

## వడ్డేపల్లిని కలిసిన కూకట్‌పల్లి బజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ సభ్యులు

**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 24, ప్రభాతవార్త :** కూకట్‌పల్లికి చెందిన బజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ సభ్యులు గురువారం బిజెపి నాయకులు, తిరుమలి తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు అడ్వైజరీ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకె అందజేశారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ కూకట్‌పల్లిలో బజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు చేపడుతూ ముందుకు వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ సభ్యులు నాయినేని రాజశేఖర్‌రావు, దుర్గాప్రసాదరావు, హర్షవర్ధన్‌రెడ్డి, రాజేందర్‌రావు, రాహుల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



రాజేశ్వరరావుకు పుష్పాగుచ్ఛాన్ని అందజేస్తున్న యూత్ సభ్యులు

## వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు

**చిక్కడపల్లి, నవంబరు 24, ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో ఉన్న వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో డిసెంబరు 12వ తేదీ నుంచి 2023 జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాసోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించబోతున్నట్లు ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ జి.మురళీప్రసాద్, ఈవో మాచర్ల దేవనాథం వివరించారు. ప్రతి రోజు ఉదయం 5.30 గంటలకు తిరుప్పావై సేవాకాలం, తీర్థప్రసాద వితరణ, మంత్రపుష్పం, 7.30 గంటలకు మహాసంకల్ప పూర్వ ఏకాదశ మన్యుసూక్త అభిషేకం, ఉదయం అర్చనలుంటాయన్నారు. ధనుర్మాసోత్సవాల సందర్భంగా 2023 జనవరి 2న 'వైకుంఠ ఏకాదశి' సందర్భంగా ఉత్తర ద్వారదర్శనం, విష్ణుసహస్రనామ పారాయణాలు, 2023 జనవరి 1న ఆంగ్లనామ సంవత్సరం, 11న 'కూడారై ఉత్సవం', 14న భోగి సందర్భంగా గోదారంగనాథస్వామి కళ్యాణోత్సవం ఉంటుందన్నారు. 15న మకరసంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలుంటాయన్నారు. కాగా ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని సమయానుకూలంగా లక్షతులసి పూజ, లక్ష తమలపాకు పూజ, లక్ష పుష్పర్చన కారక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఏఐటీయూసి సమావేశం

**నిజాంపేట్, నవంబర్ 24 ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద గురువారం ఏఐటీయూసి నాయకుడు పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఏఐటీయూసి మున్సిపల్ కార్మికుల రాష్ట్ర అధ్యక్షుడు ఏసురత్నం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ ఏఐటీయూసి ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించామన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన 70మంది కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు రాలేదని తెలిసిన వెంటనే మేనేజర్‌తో మా ట్లాడి జీతాలు వచ్చే విధంగా కృషి చేశామన్నారు. 61సంవత్సరాలు దాటిన మున్సిపల్ కార్మికులు తమ వారసులు ఎవరికైనా ఉద్యోగమార్పిడి ద్వారా ఉద్యోగం కల్పించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆశియాదయ్య, దుర్గయ్య, భాగ్యమ్మ, నర్సమ్మ, జితయ్య, అమృతమ్మ, యాదమ్మ, కృష్ణ, రాజు, రవి, సూపర్‌వైజర్లు, బిల్‌కలెక్టర్లు పాల్గొన్నారు.



వార్డు కార్యాలయం ముందు సమావేశమైన కార్మికులు

## బోయిన్‌పల్లి చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

**కంటోన్మెంట్, నవంబర్ 24, ప్రభాతవార్త :** బోయిన్‌పల్లి చౌరస్తా, పోస్టాఫీస్ ప్రాంతాల్లో నిత్యం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ బాలనగర్ ట్రాఫిక్ ఏసిపి చంద్రశేఖర్ రెడ్డి, నార్త్‌జోన్ ఏసిపి గంగారెడ్డి, తిరుమలగిరి ట్రాఫిక్ సిఐ పురుషోత్తములు పర్యవేక్షించారు. చౌరస్తా రోడ్డుకిరువైపులా ఆర్మీ అధికారులు, స్మశాన వాటిక కమిటీ ప్రతినిధులతో, కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌లతో చర్చించి రోడ్డు వెడల్పుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమస్య పరిష్కారం అయ్యే విధంగా ఇరుపక్షాలను ఒప్పిస్తే రోడ్డు వెడల్పుపై పరిష్కారం జరుగుతుందని జంపనప్రతాప్ అధికారులకు సూచించారు.



ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తున్న పోలీస్ అధికారులు జంపన ప్రతాప్

## ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ప్రత్యే ప్రార్థనలు

**చిక్కడపల్లి, నవంబరు 24, ప్రభాతవార్త :** ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ గోల్కొండ క్రాస్‌రోడ్స్‌లోని ప్రముఖ హెబ్రోన్ చర్చ్(సొసైటీ) ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాబోయే క్రిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అఖిలభారత దైవసేవకుల ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఢిల్లీ నుంచి ప్రసంగీకులుగా విచ్చేసిన జేసీ రావు, స్టీఫెన్ చిన్నప్పతో పాటు హెబ్రోన్ చర్చ్ దైవసేవకులు జోసెఫ్ పి.కురియన్‌లు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన దైవసేవకులకు క్రిస్మస్, నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో అనుసరించాల్సిన విధివిధా నాల పట్ల దిశానిర్దేశం చేశారు. హెబ్రోన్ సొసైటీ అధికారప్రతినిధి వీరాచారి కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు. దైవసేవకులు ఐక్యంగా ఉంటూ దైవపరిచర్యలో ముందుకు సాగాలన్నారు. వివిధ భాషల్లో రూపొందించిన డైరీలు, మోటోకార్డులను దైవసేవకులకుఅందించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సెక్షన్లుగా సమావేశాలను నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గజల్ ప్రక్రియ అందరికి తెలియాలి

### - తెలంగాణ అధికార భాషా సంఘం ఛైర్మన్ మంత్రి శ్రీదేవి

**చిక్కడపల్లి, నవంబరు 24, ప్రభాతవార్త :** గజల్ ప్రక్రియ అందరికి తెలియాల్సిన అవసరం ఉందని తెలంగాణ అధికార భాషా సంఘం ఛైర్మన్ మంత్రి శ్రీదేవి అన్నారు. కొమర్రాజు ఫౌండేషన్ అధ్యక్షుడు కేవీ.జ్ఞానకుమార్, ఉపాధ్యక్షులు, గజల్ రచయిత్రి డాక్టర్ శ్యామల ఆధ్వర్యంలో 'తెలుగు గజల్ సాహితీ సప్తాహం' కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికలో జరిగిన ముగింపు కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా మంత్రి శ్రీదేవి హాజరై ప్రసంగించారు. ఉర్దూ గజళ్ళు ఉర్దూ కవులు ముషాయిరాలుగా నిర్వహిస్తూ మైమరిచి గజల్ షేర్లను ఆస్వాదిస్తారన్నారు. సప్తాహం లక్ష్యం నెరవేరేలన్నారు. గజల్ విభావరి శ్రోతలను అలరించింది. గజల్ కవులు, కళాకారులు పాల్గొన్నారు.



పాల్గొన్న అధికార భాషా సంఘం ఛైర్మన్ మంత్రి శ్రీదేవి

## వడ్డెపల్లి రాజును మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా లీగల్ సెల్ సభ్యులు సద్గునారెడ్డి

**యూసుఫ్‌గూడ, నవంబర్ 24, ప్రభాతవార్త :** అన్నివేళల బేజేపీ నాయకులు కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ అని తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు అడ్వజరీ కమిటీ సభ్యులు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. గురువారం నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివి జన్ బీజేపీ కార్యాలయాల్లో నాయకులను కార్యకర్తలను కలవటం జరుగుతుందని అదేవిధంగా వారు ఎదుర్కొంటున్న సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ మహిళామోర్చా లీగల్ సెల్ మెంబర్ సద్గునారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువతో సన్మానించారు.



వడ్డెపల్లి రాజును మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా లీగల్ సెల్ సభ్యులు సద్గునారెడ్డి

## కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్‌తో పొంచి ఉన్న ప్రమాదం

**షాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త :** మండలంలోని నాగర్‌గూడ గ్రామంలో శ్రీనివాస్ కాలనీలో ఇండ్ల మధ్య ట్రాన్స్‌ఫార్మర్ కంచె లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పిల్లలు ఆడుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళు_న్నారు. దీంతో చిన్నారులకు విద్యుత్ షాక్ తగిలిన సంఘటనలు ఉన్నాయి. విద్యుత్ శాఖ అధికారులు స ్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచెను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించాలి

### - డిఆర్‌సీసీ, కంపోస్ట్ యార్డ్ పరిశీలన

**ఘట్‌కేసర్, నవంబర్ 24, ప్రభాతవార్త :** ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని డంపింగ్‌యార్డ్, కంపోస్ట్ ఎరువు తయారీ, డిఆర్‌సీసీ షెడ్డును గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ పి.వేమనరెడ్డిలు పరిశీలించారు. ఈసందర్భంగా జేసీబితో డంపింగ్‌యార్డును శుభ్రం చేయించి కంపోస్ట్ తయారీ విధానాన్ని చూసి వివరాలు తెలుసుకున్నారు. స్వచ్ఛసర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా తడి, పొడి చెత్తలను పరిశుద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి వేర్వేరుగా సేకరించాలని ఒకే డబ్బాలో వేసి ఇచ్చే వారికి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఘనవ్యర్థాల నిర్వహణ కోసం ఏర్పాటు చేసి కంపోస్ట్ యార్డు పూర్తి స్థాయిలో వినియోగంలోకి రాకపోవడం కూడా కారణమని ఆమె తెలిపారు. చెత్త సేకరణలో సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకొని డంపింగ్‌యార్డులకు తరలించి కార్మికులకు అందించాలని సూచించారు. మున్సిపల్ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, స్వచ్ఛసర్వేక్షణ్ ఇంచార్జ్ యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్‌ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

**షాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త :** ధరణి పోర్టల్‌ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గురువారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు రైతు పోరుబాటలో భాగంగా షాబాద్ తహాసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి, ఆర్ఎస్ఐకి రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచడానికే ధరణిని తీసుకువచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేసి రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు అశ్విని, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, ఆశోక్, నాయకులు రాంరెడ్డి, ఆంజనేయులు, స్వామి, వసంతం భార్గవరామ్, పెంటారెడ్డి, ఖుద్దూస్, జంగయ్య, గౌరీశ్వర్, బుచ్చయ్య, పెంటయ్య, సుభాష్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, రవి, శివకుమార్, మాజీ సర్పంచులు శేఖర్, రవీందర్‌నాయక్, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఐటి, ఇడి దాడులు కేంద్ర కక్ష సాధింపు చర్యలే

**సైఫాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త :** మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేని బిజెపి ఐటి దాడులతో రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులను, బంధువులను భయభ్రాంతులకు గురిచేస్తున్నదని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు ఆరోపించారు. రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, వారి కుటుంబ సభ్యులపై ఐటి అధికారులు దాడులు నిర్వహించిన పద్ధతి సక్రమంగా లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై కక్షగట్టి ఐటి, ఇడిలతో దాడులు చేయిస్తున్నదని, ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో కేంద్రం ఐటి, ఇడిలతో దాడులు చేయంచకుండా కేవలం కక్షసాధింపుకోసం బిజెపి పాలితర రాష్ట్రాలలో కొనసాగిస్తున్నదని విమర్శించారు.

## అత్యుత్తమశ్రేణి కవి ఎ.సూర్యప్రకాష్ - ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

**నాంపల్లి, నవంబరు 24, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాదు జిల్లాలో జన్మించి కళాశాల అధ్యాపకుడుగా, ప్రధానాచార్యుడుగా ఉత్తమ విద్యాత్మక విధులను నిర్వహిస్తూ 50 ఏళ్లనాడే అద్భుతమైన కవిత్వం వ్రాసిన ఆ స్పారి సూర్యప్రకాష్ అత్యుత్తమ కవి తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. గురువారం ఉదయం బొగ్గులకుంట సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంఒ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శివారెడ్డి సూర్యప్రకాష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి ఆచార్య మడుపు కులశేఖరరావు సాహితీ పురస్కారాన్ని, పురస్కారంతోపాటు 5వేల రూపాయల నగదు, జ్ఞాపిక అందజేశారు. కథ, నవల, నాటకం, గల్పిక, వ్యాసం, విమర్శ వంటి అనేక ప్రక్రియల్లో సూర్యప్రకాష్ దశాబ్దాల కిందటే వ్రాసిన రచనలు నేటికీ అగ్రశ్రేణిలో ఉన్నాయన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య స్వాగతోపన్యాసంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వాధిపతి, ప్రముఖ సాహితీవేత్త ఆచార్య మడుపు కులశేఖరరావు పేరుతో వారి కుమారుడు ప్రభాకర్‌రావు ఈ పురస్కారానికిగాను పరిషత్తులో నిధిని అందజేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో కులశేఖరరావు కుమార్తె పద్మావతి, పలువురు సాహిత్యాభిమానులు పాల్గొనగా చివరిగా పురస్కార స్వీకర్త ఎ.సూర్యప్రకాష్ వచన కవిత-దశ దిశ అనే అంశంపై ప్రసంగించారు.



పురస్కారంతో సత్కరిస్తున్న శివారెడ్డి, చెన్నయ్య

## అడిషనల్ ఎస్పీకి సన్మానం

**కంటోన్మెంట్, నవంబర్ 24, ప్రభాతవార్త :** పోలీస్ శాఖలో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై వికారాబాద్ అడిషనల్ ఎస్పిగా బదిలీ అయిన మురళీధర్ రావ్‌ను గురువారం అడ్డగుట్ట నార్త్ లాలాగూడకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వీరహన్‌మాన్ దేవాలయం అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఎం.మోహన్,రాము, వెంకటేశ్ యాదవ్‌లు శాలువ కప్పి పూల మాలలతో ఘనంగా సత్కరించారు.



అడిషనల్ ఎస్పి మురళీధర్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నేతలు

## రౌడీషీటర్‌లకు కౌన్సిలింగ్



కౌన్సిలింగ్ ఇస్తున్న ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్ రావు

**చార్మినార్, నవంబరు 24, ప్రభాతవార్త :** డబీర్‌పురా పోలీస్‌స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ కోటేశ్వర్ రావు గురువారం స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్‌లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్స్‌స్పెక్టర్ కోటేశ్వర్ రావు మాట్లాడుతూ రౌడీషీటర్‌లు మంచి ప్రవర్తనతో మెలగాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషటర్‌లను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 26న రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**సైఫాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త :** ఈ నెల 26న భారత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారి కంగా నిర్వహించాలని జాతీయ అత్యాచారాల నిరోధక దళం (నఫ్) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం హైదర్‌గూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటి రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్, ఉపాధ్యక్షురాలు పులి కల్పన, ప్రధాన కార్యదర్శి సామెల గంగన్న, కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ పీఠిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని 26వ తేదీన ఉదయం 11 గంటలకు ఏకకాలంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం సైతం అధికారికంగా చేపట్టాలని, కోరారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టడానికి సర్క్యులర్స్ జారీ చేసినందున రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే సర్కులర్ జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రతిజ్ఞ చేస్తామన్నారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సక్రమంగా అమలు జరగకపోవడంతో దళితులు, గిరిజనులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు



సమావేశంలో మాట్లాడుతున్న బత్తుల రాంప్రసాద్

## సమస్యలు పరిష్కారిస్తానని ఎమ్మెల్యే హామీ

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త :** నల్లకుంట డివిజన్‌లోని గాంధీనగర్ లంకలో అంబర్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గురువారం ఉదయం జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటిహాల్‌ను అధునీకరించాలని, డబుల్‌బెడ్‌రూం ఇళ్ళను మంజూరు చేయాలని, రోడ్లుకు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు శంకర్, సువర్ణ, దివ్య, శాకిర్, నల్లకుంట డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, బస్తీ వాసులు నర్సింగ్‌రావు, హరిబాబు, బాలస్వామి, కృష్ణ, అరుణ, పుష్పలత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న కాలేరు వెంకటేష్

## అబివృద్ధికి కృషి చేస్తున్న ఆర్‌కెను సన్మానించిన బిజెపి నేతలు

**కంటోన్మెంట్, నవంబర్ 24, ప్రభాతవార్త :** కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణను గురువారం బిజెపి నాయకులు ఘనంగా సత్కరించా రు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బానుక మల్లికార్జున్, కె.బి.శంకర్, బాణాల శ్రీనివాస్ రెడ్డి, విజయానంద్, కొమ్ముల మధు మహిళా ప్రతినిధు లు పాల్గొన్నారు.



రామక్రిష్ణను సన్మానిస్తున్న బిజెపి నేతలు

## రికాబ్‌గంజ్‌లో అన్నదానం

**చార్మినార్, నవంబరు 24, ప్రభాతవార్త :** అశోక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రికాబ్‌గంజ్‌లో అన్నదాన కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ ఫౌండేషన్ అధ్యక్షు లు ఫంకజ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ రికాబ్‌గంజ్‌లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశా మని తెలిపారు. పవన్ బట్ట డ్, రాజేష్‌తో పాటు పలు వురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



అన్నదానంలో పాల్గొన్న అశోక్ ఫౌండేషన్ సభ్యులు



## ప్రణాళికాబద్ధంగా సమస్యలు పరిష్కరిస్తాం

### కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్

**అల్వాల్, నవంబరు 24, ప్రభాతవవార్త :** ప్రణాళికాబద్ధంగా సమస్యలను పరిష్కరిస్తున్నా మని వెంకటాపురం కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్ తెలిపారు. 5లక్షలు వ్యయంతో గ్రీన్‌ఫీల్డ్ బస్‌స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన హైమాస్క్ విద్యుత్ దీపాలను కార్పొరేటర్ ప్రారంభించడం జరిగింది. ప్రజా సమస్యలు పరిష్కారంలో ఎమ్మెల్యే మైనంపల్లి సహకారం ఎనలేనిదని సబిత కిషోర్ పేర్కొన్నారు. రోడ్లు డ్రైనేజీ వీది దీపాలు మంచినీరు వంటి ప్రాథమిక వసతులను దశల వారీగా కల్పిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐ స్వాతి టిఆర్ఎస్ నేతలు అనీల్ కిషోర్ సంతోష్ ముత్యాలు అనంత్ నర్సింగ్ మోసిన్ షబ్బీర్ సుదేష్ లక్ష్మణ్ శివ చంద్రశేఖర్ పెంటన్న శ్రీను జనార్ధన్ పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు



**అల్వాల్, నవంబరు 24, ప్రభాతవవార్త :** దేవుని అల్వాల్ చారిత్రాత్మకమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం 3 లక్షలు వచ్చింది. గత రెండు నెలలకు గాను హుండీ లెక్కింపు జరిగింది, ఆలయ వంశ పారంపర్య ఛైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైయించార్ ఈఓ నరేందర్ దేవాదాయ శాఖ అధికారి మదుబాబులు సమక్షంలో సిబ్బంది హుండీని తెరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ధర్మకర్త వెంకటరామి రెడ్డి జెఎసి నేత సురేందర్ రెడ్డి, శివరామక్రిష్ణ పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్ పనులను పరిశీలించిన దూసరి

**హైదరాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త :** గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాల మేరకు గోల్నాక డివిజన్‌లోని ఆలీ కేఫ్‌నుంచి తులసిరామ్ నగర్ వరకు చేపట్టిన స్పీడ్‌బ్రేకర్‌పనులను గురువారం అర్ధరాత్రి శ్రీనివాస్‌గౌడ్ పరిశీలిం చారు.ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నర్సింగ్‌యాదవ్, గోపాల్‌రెడ్డి, అరవింద్, ఉమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న దూసరి శ్రీనివాస్‌గౌడ్


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, JAMEELUNNISA, R/o.H.No. 42-936/3, Bagh-e-Hyderi, Moula Ali, Sec'bad, T.S. Changed My Name as Jameel Unnisa Binte Shaik Sayeed W/o.Mohammed Rizwan.

(Ro.No.061583)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైనసంబంధం లేదు.



తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

కొటేషన్ ప్రకటన నెం.ENG-01/GHMC/DIV-21/2022-23, తేది: 23.11.2022

ఈవెంట్స్: సర్కిల్-21 చందానగర్ GHMC కార్యాలయ భవనంలో ప్రిక్యాస్ట్ ఆర్‌సిసి స్లాబ్ సైజ్ ఏర్పాటు మరియు ప్రిక్యాస్ట్ సిసి కెర్బ్ మరియు సరఫరా, బిగింపుసకు కొటేషసులు కోరబడుతున్నవి. తేదీ, సమయం: 24.11.2022 మ.12.00 గం.ల వద్ద నుండి 01.12.2022 మ.12.00 గం. వరకు. సంబంధిత అధికారి చిరునామా: పైన పేర్కొన్నది. తదుపరి వివరాలు www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, చందానగర్ డివిజన్-21, SLP జోన్, GHMC

DIPR.No.9382-PP/CL/Advt/1/2022-23, తేది: 24.11.2022



తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ, సంక్షిప్త టెండర్ ప్రకటన
GHMC

నిట్ నెం.23/EEC-4/LBNR/GHMC/2022-23, తేది: 24.11.2022

పని పేరు: నిర్వహణ పనులు-1 నం. అంచనా మొత్తం: రూ.8.65 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/ముగింపు తేదీలు, సమయం: 24.11.2022 మ.2.00 గం. 25.11.2022 మ.2.00 గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నెం: శ్రీ డి. కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి.నగర్, సర్కిల్-4, GHMC (M): 9989094468. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తరఫున, L.B. నగర్, సర్కిల్-4, GHMC

DIPR.No.9385-PP/CL/Advt/1/2022-23, తేది: 24.11.2022


**IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE: R.R.DISTRICT: AT NTR NAGAR**
**E.A.No. 74 OF 2017 IN E.P.No. 79 OF 2017 IN O.S.No. 222 OF 2011**

BETWEEN:
**M/s Margadarsi Chit Fund Pvt Ltd.** ...Petitioner/DHR
AND
**Mr. V. Gopal Rao & Others** ...Respondents/JDRs

To,
**Mr. P. Rama Chandra Rao,**
S/o P. Gopalaiah,
W/as: T.M., H.R.No.198203718,
O/o. B.S.N.L., Telephone Exchange,
Jaggaiahpet, Krishna District. ...Resp/JD.No.05

Please take notice that the above E.A.No.74 of 2017 in E.P.No.79 of 2017 is filed against you for with hold an amount of Rs.1,61,766/- (Rupees One Lakh Sixty One Thousand Seven Hundred and Sixty Six Only) and the same posted to 28.11.2022 for your appearance in the court at 10.30 a.m. If you fail to attend the court on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE COURT//

**K. YADAGIRI RAO,**
**Advocate for DHR,**
Off: 104, Aditya Towers, Vinayaka Nagar, Neredmet, Secunderabad.

**IN THE COURT OF THE HON'BLE DEBTS RECOVCERY TRIBUNAL-II AT: HYDERABAD**
**I.A.No. 533 OF 2021 IN S.A.No. 282 OF 2019**

Between:
M/S. Apsara Nextgen Homes India Pvt.Ltd ....Petitioner/Applicant
AND
Canara Bank& Others ....Respondents/Respondents

To,
1.Medisetti Venu
S/o Medisetti keshavaulu,
R/o H.No. 38-06, Sri Vara Laxmi Nagar
Opp: Krishnaveni Talent High School
Saroornagar-50008. ...Respondent No.3
2. Sri. Samudrala Venkateshwarlu,
S/o Sri Samudrala Venkataiah
R/o H.No. 17-60/1, BNR Colony,
Devarakonda, Nalgonda-508 248
Telanga State. ...Respondent No.4

Please take notice that, the petitioner/applicant in the S.A.No 282/2019 on the file of the DRT-II, Hyderabad, filed petition vide I.A.No 533/2021 under Order 1 Rule 10 C.P.C. to impleade you in the above S.A. as Respondent Nos. 3 & 4 and the same is posted to 19.12.2022. Hence, you are hereby called upon to appear on 19.12.2022 at 11.00 A.M. before the DRT-II, Hyderabad either in person or through Advocate else the matter will be decided on merits.

(BY ORDER OF THE HON'BLE TRIBUNAL)

V.V.RAMANA&
T.SWAMI, Advocates
#Flat No.303, 6-2-969, In-Tech Residency Apts, Khairatabad, Hyderabad - 500004
Date: 10.11.2022 Place: Hyderabad

**IN THE COURT OF THE HON'BLE DEBTS RECOVCERY TRIBUNAL-II AT: HYDERABAD**
**I.A No. 4089 OF 2019 IN OA. No.857 OF 2018**

Between:
K. Nataraj Goud ....Petitioner/Defendant No.3
AND
Indian Bank (Allahabad Bank) & 2 Others ....Applicant/Defendants 1&2

To,
1. M/s. Alpine Biotech, Rep by Prop. Smt. Jangirla Latha, W/o. Sri Jangirla Bharath Kumar,Office H.No.1-7-388/GF@, Sri Sai Eswar Enclave, Opp: Secunderabad Bank, Musheerabad, Hyderabad-500020. ...Defendant No. 1
2. Smt. Jangirla Latha, W/o. Jangirla Bharath Kumar, Aged about 39 years, R/o. H.No.1-6-212/65/107/20, Gangaputra Colony, Parsigutta, Hyderabad-500020. ...Defendant No.2

Please taken notice that my client K.Nataraju Goud moved the Hon'ble Debts Recovery Tribunal-II, Hyderabad vide I.A.No.4089 of 2019 in O.A.No. 857 of 2018 to condone the dealy of 122 days in filing the set aside the exparty decree dated 06.03.2019 and upon hearing the matter the Hon'ble DRT-II, Hyderabad was ordered notice to you while posting the matter to 10.01.2023. Hence, you are herby called upon to appear on 10.01.2023. at 11.00 A.M. before the DRT-II, Hyderabad either in person or through Advocate else the matter will be decided on merits.

(BY ORDER OF THE HON'BLE TRIBUNAL)

V.V.RAMANA&
T.SWAMI, Advocates
#Flat No.303, 6-2-969, In-Tech Residency Apts, Khairatabad, Hyderabad - 500004
Date: 10.11.2022 Place: Hyderabad

**IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI**
**E.P. No.26 OF 2021 IN O.S. No.213 OF 2011**

Between:
**Vadlamudi Mohan Rao**
Died per LR A. Padmaja ...Decree Holder
And
**B. Visweswara Rao** ...Judgment Debtor

**NOTICE**

To,
**Sri B. Visweswara Rao,**
S/o Late Venkateswara Rao,
aged about 69 years, Occ: Business,
R/o 1-7-2/1, Kamala Nagar, ECIL
Post, Kapra, R.R.District.

Please take notice that the Decree-Holder above referred, in pursuance of the Judgment and decree in O.S.No.213 of 2011, dated 03.05.2019, had filed the above E.P. for recovery of the decretal amount. The notices ordered to you in the above E.P. remained unserved as you are said to have shifted away your residence and your where abouts not known. The Hon'ble Court vide orders dated 14.11.2022 was pleased to direct publication in Newspapers for your appearance on 09.01.2023 @ 10.30 a.m. before the said Hon'ble Court. You are to appear either in person or through an Advocate on your behalf, duly instructed, on the given date and time before the said Hon'ble Court, lest, matter would be proceeded with in your absence, as per Law.

//By Order//

**Sd/- M/s. C.A.R. SESHAGIRI RAO,**
**Smt. JAYA SESHAGIRI RAO,**
**B. GOWRITHA, Advocates**
Res: 402, Sai Balaknadh Apts, Behind 'e' Seva Centre, C.E.Colony, Bagh Amberpet, Hyderabad-500013
**Cell: 98491 53508**

**IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI**
**E.P. No.25 OF 2021 IN O.S. No.663 OF 2011**

Between:
**A. Padmaja** ...Decree Holder
And
**B. Visweswara Rao** ...Judgment Debtor

**NOTICE**

To,
**Sri B. Visweswara Rao,**
S/o Late Venkateswara Rao,
aged about 69 years, Occ: Business,
R/o 1-7-2/1, Kamala Nagar, ECIL
Post, Kapra, R.R.District.

Please take notice that the Decree-Holder above referred, in pursuance of the Judgment and decree in O.S.No.663 of 2011, dated 03.05.2019, had filed the above E.P. for recovery of the decretal amount. The notices ordered to you in the above E.P. remained unserved as you are said to have shifted away your residence and your where abouts not known. The Hon'ble Court vide orders dated 14.11.2022 was pleased to direct publication in Newspapers for your appearance on 09.01.2023 @ 10.30 a.m. before the said Hon'ble Court. You are to appear either in person or through an Advocate on your behalf, duly instructed, on the given date and time before the said Hon'ble Court, lest, matter would be proceeded with in your absence, as per Law.

//By Order//

**Sd/- M/s. C.A.R. SESHAGIRI RAO,**
**Smt. JAYA SESHAGIRI RAO,**
**B. GOWRITHA, Advocates**
Res: 402, Sai Balaknadh Apts, Behind 'e' Seva Centre, C.E.Colony, Bagh Amberpet, Hyderabad-500013
**Cell: 98491 53508**

# ఉప్పల్ సర్కిల్‌లో యధేచ్ఛగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు..!

## ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు : పట్టించుకోని అధికారులు



రామంతాపూర్‌లో ఫుట్‌పాత్ ఆక్రమించి నర్సరీ ఏర్పాటు దృశ్యం ఇన్‌సెట్‌లో ఫుట్‌పాత్‌లు ఆక్రమించి వేసిన ఇసుక కుప్పలు

**ఉప్పల్, అక్టోబరు 24 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్‌లోని పలు ప్రాంతాల్లో ప్రధాన రహదారుల వెంట ఉన్న ఫుట్‌పాత్‌లను ఆక్రమించి యధేచ్ఛగా వ్యాపారాలు చేస్తున్నారు. జాతీయ రహదారులపైనే ఆక్రమంగా వ్యాపారాలు సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఫుట్‌పాత్ ఆక్రమణల వెంట ఉన్న వ్యాపారుల నుంచి కొందరు కిందిస్థాయి అధికారులు కాసులు దండుకుంటున్నట్లు విమర్శలు ఉన్నాయి. వివరాలి లా ఉన్నాయి. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్ రింగ్ రోడ్ నుంచి రామంతాపూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులు ఫుట్‌పాత్‌లు నిర్మించారు. ఫుట్‌పాత్‌ల వెంట ప్రత్యేకంగా అలంకరించి మొక్కలు కూడా నాటారు. అయితే కొద్ది రోజులకే వీటిని పలు చోట్ల కొందరు ఆక్రమించి ఇసుక, నర్సరీ, ఇతర వ్యాపారాలు చేస్తున్నారు. దీనిపై పోలీసులు, మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఇసుక, నర్సరీ వ్యాపారుల దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతోంది. ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి రామంతాపూర్‌కు వెళ్లే రహదారిలో అనుమతికి విరుద్ధంగా కొందరు ఇసుక వ్యాపారులు రోడ్డుపైనే ఇసుక వేసి వ్యాపారం చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. నడిరోడ్డును ఆక్రమించి లారీలు రోడ్డుపై నిలిపి ఉంచినా అధికారులు దీనిపై చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఫుట్‌పాత్‌లు నిర్మించి తిరిగి వాటి నిర్వహణ పట్టించుకోని అధికారులు వాటిని దుర్వినియోగం చేస్తున్నా దీనిపై శ్రద్ధ తీసుకోకపోవడంపై పలువురు విమర్శలు చేస్తున్నారు. రోడ్డుకు సుమారు 5కిమీ పరిధిలో ఇసుక, కంకర, ఇతర వస్తువులు ఫుట్‌పాత్‌లపై వేసి విక్రయాలు చేస్తున్నారని పేర్కొంటున్నారు.

**ఫుట్‌పాత్‌లు ఆక్రమించి వ్యాపారుల దందా..!**

రామంతాపూర్ ప్రధాన రహదారిలో పలు చోట్ల ఫుట్‌పాత్‌లు ఆక్రమించి పలువ్యాపారాలు చేస్తున్నారు. నిత్యం ఈ దారిలో తిరిగే ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా దీనిపై దృష్టి కేంద్రీకరించకపోవడంపై పలు అనుమానాలు వస్తున్నాయి. కొందరు కింది స్థాయి సిబ్బంది ఇసుక, కంకర, నర్సరీ వ్యాపారుల నుంచి ప్రతి నెలా మామూళ్లు వసూళ్లు చేస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఫుట్‌పాత్‌లు ఆక్రమించడం వల్ల దీనిపై నడిచేందుకు వీలు లేకుండా తయారైంది. ఉన్నతాధికారులు స్పందించి దీనిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బిజెపి అధికారంలోకి వస్తే కుక్కలు చింపిన విస్తరే : మంత్రి సబితారెడ్డి



ప్రసంగిస్తున్న మంత్రి సబితారెడ్డి: పక్కన అనితారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, నవంబర్ 24 ప్రభాతవార్త:** కెసిఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అనీ అదే బిజెపి అధికారంలోకి వస్తే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరాకు లాగా మారుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట్‌లోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్స్‌లో కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడిరాంరెడ్డి అధ్యక్షతన మహేశ్వరంనియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. సిఎం కెసిఆర్ అంటేనే బిజెపికి భయం పట్టుకుందనీ అంతేకాకుండా ఈర్ష్యా ద్వేషాలతో తెలంగాణలో కల్లోలం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. కులం, మతం, భగవంతుని పేరుతో బిజెపి అరాచకాలు చేస్తుందని ఆమె విమర్శించారు. ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన మోడీ ప్రధానిలా కాకుండా బిజెపి నేతగా మాట్లాడారని సబితారెడ్డి ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల దృష్ట్యా పార్టీ శ్రేణులు క్షేత్ర స్థాయి నుండి పని చేయాలనీ ఇందులో భాగంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని, పార్టీలో ఉండే ప్రతి ఒక్కరికీ బాధ్యతలు ఉంటాయనీ వాటిని విస్మరించరాదని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జడ్పీ ఛైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, నియోజకవర్గ నేత కొత్త మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, మీర్‌పేట్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, జిల్లెల కృష్ణారెడ్డి, పెద్దబావి వెంకట్‌రెడ్డి, భవానీ వెంకట్‌రెడ్డి, అర్కల భూపాల్‌రెడ్డి, కామేష్‌రెడ్డి, సూర్ణగంటి అర్జున్ పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, లిక్కి మమతా కృష్ణారెడ్డి, నిమ్మల నరేందర్‌గౌడ్, అరవింద్ శర్మ, బోయిన మహేందర్‌యాదవ్, ఇక్బాల్ బిన్ ఖలీఫా, అక్కిరెడ్డి, యెల్లుల సుదర్శన్‌రెడ్డి, కర్రె బల్వంత్, సిల్వేరి సాంబశివ, కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడి పూజ



పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, చింతల తదితరులు

**వనస్థలిపురం, నవంబరు 24 ప్రభాతవార్త :** వనస్థలిపరంలోని శ్రీ లక్ష్మీగణపతి ఆలయ ప్రాంగణంలో గల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. గురువారం జరిగిన ఈ మహా పడి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ 18వ పడి పూజా కార్యక్రమానికి వనస్థలిపురం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్, పి.వి.నర్సింహ్మారావు, కొలిశెట్టి విజయ్‌కుమార్, గాండ్ల ఆనంద్‌రాజ్, అయ్యప్ప ఆలయ ఛైర్మన్ భాస్కర్‌రావు, అధ్యక్షుడు ఆనంద్‌రావు, సభ్యులు అరవింద్‌గౌడ్, దాసుగౌడ్, గురుస్వాములు సత్యనారాయణ స్వామి, ఓంకారస్వామి ఇంఛార్జిలు స్వాములు విఠల్, సంజీవరెడ్డి, కృష్ణారావులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలి : చెకొలేకార్ శ్రీనివాస్



తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న చెకొలేకార్ తదితరులు

**మలక్‌పేట, నవంబరు 24 ప్రభాతవార్త :** ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి, మాజీ కార్పొరేటర్ చెకొలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లి సైదాబాద్ మండల తహశీల్దార్‌ను కలిసి ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్‌తో రైతులు మానసికంగా ఇబ్బందులకు గురవుతుండడంతోపాటు భూములు, డబ్బులు నష్టపోతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలకు ఇబ్బందికరంగా మారిన ధరణి పోర్టల్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

**హయత్‌నగర్, నవంబరు 24 ప్రభాతవార్త:** భూరికార్డులలో లోపాలను సరిచేసి రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం హయత్‌నగర్ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ ఎల్.బి.నగర్ ఇంఛార్జీ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ... 2017లో భూ రికార్డుల సవరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ కారణంగా ఎంతో మంది రైతులు ఇబ్బందుల పాలవుతున్నారని మండిపడ్డారు. ధరణిలో లోపాల కారణంగా తరాలనుంచి ఉన్న భూమి యాజమాన్య హక్కులు కోల్పోవడంతో క్రయవిక్రయాలు చేసుకోలేకపోవడం, బ్యాంకురుణాలు పొందలేకపోవడం జరుగుతోందన్నారు. కౌలు రైతులను ప్రభుత్వం గుర్తించక పోవడం వల్ల వేలాది మందిరైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వివరించారు. ధరణి పోర్టల్‌ను పూర్తిగా రద్దుచేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతుల భూములను పూర్తిస్థాయిలో సర్వేచేసి టైటిల్ గ్యారెంటీ చట్టాలని అమలు చేయాలని తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు మకుటం సదాశివుడు, సుజాతారెడ్డి, శ్రీనివాస్, నర్సింహాయాదవ్, శశిధర్ రెడ్డి, జైపాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, భాస్కరాచారి, శరత్‌రెడ్డి, కల్పనారెడ్డి, సంగీతారెడ్డి పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

**నేరెడ్‌మెట్ నవంబర్ 24 ప్రభాతవార్త:** టిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు డివిజన్ కార్యవర్గ సమావేశం గురువారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో బూత్ ఇన్‌చార్జీలను నియమించిన అనంతరం వారికాలనీల్లో సుమారు 100 ఓటర్లను టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వాన్ని తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. టిఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం చేపట్టిన పథకాలను వారికి వివరించాలన్నారు. ప్రజలకోసమే టిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సత్యమూర్తి, నాయకురాళ్ళు పల్లెవిజయ, కవిత, నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్, ఉమాపతి, నరేష్, బ్రహ్మయ్య, రాము, వైశాలి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాభవానినగర్‌లో త్రాగునీరు రోడ్ల పాలు - పట్టించుకోని జలమండలి అధికారులు



**సైదాబాద్, నవంబరు 24 ప్రభాతవార్త:** చంపాపేట డివిజన్ దుర్గాభవానినగర్‌లో గత 10రోజులనుండి త్రాగునీరు వృధాగాపోతున్నా జలమండలి అధికారులు పట్టించుకోవడం లేదు. నీటివృధా గురించి స్థానికులు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ వారినుంచి ఎలాంటి స్పందన లేదు. కాలనీకి సంబంధిచిన వాల్వ్ పోయిందని గత పది రోజుల నుంచి అధికారులు చెబుతున్నారని, అయితే దానికి మరమ్మత్తులు చేపట్టడానికి మాత్రం అధికారులు చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు పేర్కొంటున్నారు. చుక్క నీటిని కూడా వృధా చేయవద్దని ప్రకటనలు గుప్పించే జలమండలి అధికారులు తమ నిర్లక్ష్యం వల్ల గత పది రోజులుగా దుర్గాభవానినగర్‌లో దాదాపు అయిదు రోడ్లలో త్రాగు నీరు రోడ్ల పాలవుతున్నా పట్టించుకోక పోవడం గమనార్హం.

## హయత్‌నగర్ డిగ్రీ కళాశాలలో ఇంటర్ కాలేజీ కబడ్డీ టోర్నమెంట్

**హయత్‌నగర్, నవంబరు 24 ప్రభాతవార్త :** హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 29, 30వ తేదీలలో ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.కె. సురేష్‌రెడ్డి తెలిపారు. గురువారం కళాశాలలో ప్రిన్సిపల్ జోత్స్నప్రభ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో టోర్నీ ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టోర్నీలో ఉస్మానియాయూనివర్సిటీపరిధిలోని 40 ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పాల్గొంటాయని తెలిపారు. ఈనెల 28వ తేదీలోగా ఆయా కళాశాలలు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

**క్యాన్సర్‌పై అవగాహన...** కళాశాలలో గురువారం కిల్ ద క్యాన్సర్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కుకట్‌పల్లి ఇస్కాన్‌వారి సహకారంతో నిర్వహించినకార్యక్రమంలో విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. చక్కని జీవన శైలి, చిన్నచిన్న మార్పులు, ఆహారపు అలవాట్లతో క్యాన్సర్‌ను సమూలంగా తరిమికొట్టవచ్చని ప్రిన్సిపల్ జోత్స్నప్రభ సూచించారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థుల వీడియోలను రికార్డు చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, డా.ఇంతియాజుద్దీన్ ఫారూఖీ, జహీదాబేగం పాల్గొన్నారు.

## కాలనీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : మంత్రి సబితారెడ్డి



సమస్యను పరిశీలిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**ఎల్.బి.నగర్, నవంబర్ 24 ప్రభాతవార్త:** కాలనీలోని సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్‌లోని భారతి అపార్ట్మెంట్స్, సౌమ్య అపార్ట్మెంట్ పరిసరాల్లో డ్రైనేజీ నీరు ఓవర్‌ఫ్లో అవుతున్న ప్రాంతాన్ని గురువారం రాత్రి మంత్రి సందర్శించి సమస్యను పరిశీలించారు. సమస్య జటిలంగా తయారవుతుందని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన మంత్రి తక్షణమే సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామన్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే అధికారులు స్పందించి కాలనీలలో సమస్యలు పరిష్కరించాలన్నారు.

## రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరించిన ఘనత ఎమ్మెల్యేదే



యుజిడి పనులు పరిశీలిస్తున్న రఘుమారెడ్డి తదితరులు

**సైదాబాద్, నవంబరు 24 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్‌బినగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అహర్నిషలు కృషి చేస్తున్నారని చంపాపేట డివిజన్ టిఆర్ఎస్ నాయకులు నల్ల రఘుమారెడ్డి అన్నారు. సాయిరాంనగర్ కాలనీలో చేపడుతున్న యుజిడి పనులను కాలనీవాసులతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లాడుతూ ఎల్‌బినగర్ నియోజకవర్గంలో దశాబ్దాలకాలంగా ఉన్న రిజిస్ట్రేషన్ల సమస్యను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పరిష్కరించడం జరిగి ందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వెంకటేష్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, చందుయాదవ్, నవీన్, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు ముదువు రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర్, యువజన విభాగం అధ్యక్షుడు రవి ముదిరాజ్, నాయకులు సత్యప్రకాష్, సురేందర్‌రెడ్డి, బొంబాయి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## శివసాయిలో భక్తిశ్రద్ధలతో పోలి స్వర్గం పూజలు

**సరూర్‌నగర్, నవంబర్ 24 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్ కాలనీలో పోలి స్వర్గం పూజలు ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీ గౌరీ నీలకంఠేశ్వరస్వామి సమేత శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో గురువారం తెల్లవారు జామున ఆలయ కమిటీ ఆధ్వర ్యంలో పూజలు చేశారు. ఇందులో భాగంగా ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా తయారు చేసిన కొలనులో భక్తులు దీపాలు వదిలారు. ఆలయ ప్రధాన అర్చకుడు వడ్లమాని లక్ష్మీగణపతిరావు జరిపించిన ఈ పూజల్లో ఆలయ, కాలనీ కమిటీ సభ్యులు, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో అభివృద్ధి సాధ్యం : కార్పొరేటర్ లచ్చిరెడ్డి



అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, నవంబరు 24 ప్రభాతవార్త :** అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని సామానగర్‌లో జరుగుతున్న రోడ్డునిర్మాణపు పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో కాలనీవాసులు భాగస్వాములు కావాలన్నారు. డివిజన్‌లో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ చంద్రశేఖర్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, సామ శేఖర్‌రెడ్డి, బిజెపి డివిజన్ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లష్కర్‌గూడను సందర్శించిన జమ్మూకాశ్మీర్ ప్రతినిధులు



లష్కర్‌గూడను సందర్శించిన జమ్మూకాశ్మీర్ ప్రతినిధులు

**అబ్దుల్లాపూర్‌మెట్, నవంబరు 24 ప్రభాతవార్త :** అబ్దుల్లాపూర్‌మెట్ మండల లష్కర్‌గూడ గ్రామ పంచాయతికి ఎన్ఐఆర్‌డి, రాజేంద్రనగర్ ట్రైనింగ్ సెంటర్ నుంచి జమ్మూకాశ్మీర్‌కు సంబంధించిన 27 మంది ప్రజాప్రతినిధులు సందర్శించారు. తెలంగాణ పల్లె ప్రగతి కార్యక్రమాలు, గ్రామ పంచాయతీ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. మండలాధ్యక్షురాలు బుర్ర రేఖామహేందర్ గౌడ్ వివరిస్తూ ప్రతి గ్రామంలో ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరించి ఎరువు తయారు చేయడం జరిగిందన్నారు. స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బింగి దేవదాస్‌గౌడ్, సర్పంచ్ ఎసురి పారిజాత, యంపిటిసీ సీకే సాయికుమార్ గౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపిడిఓ మమతాబాయి, యంపీఓ వినోద, పంచాయతీ కార్యదర్శి బబిత, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్ : దేప



వినతిపత్రం అందజేస్తున్న భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

**ఎల్.బి.నగర్, నవంబర్ 24 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ధరణి పోర్టల్ ఏర్పాటు చేయడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీపీసీసీఅధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు దేప భాస్కర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని సరూర్‌నగర్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేపట్టి, తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుకు నిరసనగా రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, గట్ల రవీంద్ర, నల్లేంకి ధనరాజ్‌గౌడ్, పంతంగి రాముగౌడ్, తలాటి రమేష్‌నేత, ఇష్తియాక్ గుల్షన్, బొడ్డుపల్లి మహిందర్, అరుణ, సుశీల, రవళి పాల్గొన్నారు.

## తిరుమలనగర్‌లో అయ్యప్ప పడి పూజ



పడి పూజకు హాజరైన మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, నవంబర్ 24 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్ 26వ డివిజన్ తిరుమలనగర్‌లో అయ్యప్ప స్వామి మహా పడి పూజ వైభవంగా జరిగింది. మాలధారణ చేసిన శ్రీనివాస్ స్వామి నిర్వహించిన ఈ పడి పూజకు హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అయ్యప్పకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, ఎదుల్ల ప్రతాప్‌రెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ మహిళాధ్యక్షురాలు అమృతానాయుడు, కార్పొరేటర్ రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, వినోద్ నాయక్, గుర్రం రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జగన్మాత గిరిజా దేవి శివుల కళ్యాణ మహోత్సవం



గిరిజాదేవి శివుల కళ్యాణాన్ని నిర్వహిస్తున్న భక్తులు

**సైదాబాద్, నవంబరు 24 ప్రభాతవార్త:** ఐఎస్‌సదన్ డివిజన్ లక్ష్మినగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జగన్మాత గిరిజాదేవి శివుల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవాలయ పూజారి రత్నాజి శర్మ ఆధ్వర్యంలో కళ్యాణాన్ని నిర్వహించగా వివాహ కర్తలుగా సోమలింగం దంపతులు, సాయిరాం దంపతులు, భానుప్రసాద్ దంపతులు పాల్గొన్నారు. అఖిల జగత్తుకు మూల దేవత జగన్మాత గిరిజాదేవి అని శ్రీ వేంకటేశ్వర భక్త సమాజం ఛైర్మన్ వైఎస్ ఆర్ మూర్తి పేర్కొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి గిరిజాదేవి శివుల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ప్రసాదరావు, రామానుజరావు, కనకదుర్గ, కామేశ్వరి పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాల్లో పార్కులను ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు వినతి



అదనపు కమీషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న శ్రావణ్

**నేరెడ్‌మెట్ నవంబర్ 24 ప్రభాతవార్త:** 140 డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాల్లో వెంటనే పార్కులను ఏర్పాటు చేయాలని కోరుతూ కార్పొరేటర్ శ్రావణ్ గురువారం మున్సిపల్ అదనపు కమీషనర్ క్రిష్ణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఖాళీస్థలాలు ఆక్రమణలకు గురికాకుండా వాటిలో పార్కులు ఏర్పాటు చేసే ప్రక్రియను త్వరగా ప్రారంభించాలన్నారు. దీనికి స్పందించిన కమీషనర్ మాట్లాడుతూ గతంలో పంపిన ప్రతిపాదనలను పరిశీలించి త్వరితగతన చర్యలు చేపట్టే విదంగా చూస్తామన్నారు.

## ఓటర్ల నమోదుపై రాజకీయ పార్టీ నేతలతో సమావేశం

**ఉప్పల్, అక్టోబరు 24 ప్రభాతవార్త :** ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కొత్త ఓటర్ల నమోదు, తొలగింపు, చిరునామా మార్పులపై ఈనెల 26, 27, డిసెంబర్ 3, 4 తేదిలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో మరోసారి అవకాశం కల్పిస్తున్నామని ఉప్పల్ ఎన్నికల అధికారి, డిసి అరుణకుమారి తెలిపారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో నివసించే ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు పరిశీలించుకోవాలని, జాబితాలో పేర్లు లేని వారు తిరిగి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈనెల 26 నుంచి 4వ తేది వరకు అన్ని పోలింగ్ కేంద్రాలలో ఉదయం నుంచి సాయంత్రం 5వరకు మరోసారి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీల నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో కొత్త అగ్నిమాపక కేంద్రం




ఉప్పల్ భగాయత్ హెచ్‌ఎండిఏ ఫేజ్ - 2లో కొత్తగా ఏర్పాటు చేసిన ఉప్పల్ అగ్నిమాపక కేంద్రం దృశ్యం.

**ఉప్పల్, అక్టోబరు 24 ప్రభాతవార్త :** ఉప్పల్ భగాయత్ హెచ్‌ఎండిఏ లేఅవుట్‌లో కొత్త అగ్నిమాపక కేంద్రం ప్రారంభోత్సవానికి రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఉప్పల్ భగాయత్‌లో వివిధ శాఖలకు ప్రత్యేకంగా స్థలాలు కేటాయించారు. ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్, ఫైర్ స్టేషన్, పోలీస్, పోస్టాఫీస్ తదితర విభాగాలకు స్థలాలు కేటాయించారు. ఇందులో ట్రాఫిక్ పోలీసులు ఇప్పటికే హద్దులు ఏర్పాటు చేసుకుని అందులో వాహనాలు పెట్టుకున్నారు. ప్రతి శాఖకు సుమారు 500నుంచి వెయ్యి గజాల స్థలాలను కేటాయించారు. ఉప్పల్ భగాయత్ ఫేజ్-2లో సుమారు వెయ్యి గజాల స్థలంలో ఫైర్ స్టేషన్‌కు స్థలం కేటాయించారు. ఇందులో ఇప్పటికే భవనానికి నిర్మించిన అగ్నిమాపకశాఖ అధికారులు ఈ స్టేషన్‌కు సిబ్బందిని కూడా కేటాయించారు. రెండువాహనాలు కూడా అప్పగించారు. స్టేషన్ ఆవరణాని సర్వంగా సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ఉప్పల్ శివారు ప్రాంతాల్లో కాలనీలు పెరిగిపోవడంతో అత్యవసర సమయాల్లో అగ్నిమాపక యంత్రాలు సకాలంలో రాక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని కొత్త అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. త్వరలోనే కొత్త అగ్నిమాపక కేంద్రం ప్రారంభిస్తామని ఫైర్ స్టేషన్ అధికారులు స్పష్టం చేశారు.

## కౌండిన్య గౌడ సంఘం యువజన విభాగం ఏర్పాటు

**వనస్థలిపురం, నవంబరు 24 ప్రభాతవార్త :** కౌండిన్య గౌడ సంఘం ఎల్‌బినగర్ నూతన కమిటీ ఏర్పాటైంది. యువజన విభాగం కన్వీనర్‌గా పాశం శ్రీకాంత్‌గౌడ్, వనస్థలిపురం డివిజన్ కార్యదర్శిగా మాద్గుల బాలరాజ్‌గౌడ్, హస్తినాపురం డివిజన్ ఉపాధ్యక్షుడిగా సిద్దగౌని జగన్‌గౌడ్, నియోజకవర్గ యువజన సహాయ కార్యదర్శిగా నిమ్మ భరత్‌గౌడ్ నియమితులయ్యారు. యువజన సంఘం నియామకానికి సహకరించి కౌండన్య గౌడ సంఘం గౌరవ సలహాదారు, ఎల్‌బినగర్ టిఆర్ఎస్ ఇంఛార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కెఎల్ఎన్‌ప్రసాద్‌గౌడ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఎల్లవేళలా అందుబాటులో సంఘం అభివృద్ధికి తోడ్పడతామని నూతన కమిటీ పేర్కొంది.

## ధరణి పోర్టల్ రద్దు ఆందోళనకు తరలిన మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, నవంబర్ 24 ప్రభాతవార్త:** ధరణి పోర్టల్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండల కేంద్రంలో నున్న తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ఆందోళనకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా మేయర్ తదితరులు అక్కడ పార్టీ అగ్రనాయకులతో కలిసి ఆందోళన చేసి అనంతరం అధికారులకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ రద్దు అయ్యే వరకు కాంగ్రెస్ పోరాడుతుందని అన్నారు.

## పెండింగ్ పనులను పూర్తి చేసి సమస్యలను పరిష్కరించాలి



కల్వర్టు పనులను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్, కార్పొరేటర్

**హయత్‌నగర్, నవంబరు 24 ప్రభాతవార్త:** హయత్‌నగర్ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న నాలా పనులతో ఇతర అభివృద్ధి కార్యక్రమాలను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ పంజకను కోరారు. గురువారం వారు బాతుల చెరువు కట్టకింద కొనసాగుతున్న నాలా పనులతో పాటు మునుగనూర్‌రోడ్డులోని కల్వర్టుపనులను, డిఫెన్స్ కాలనీలో కమ్యూనిటీ హాలు, రంగనాయకుల గుట్టలోని ట్రంక్‌లైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సదుపాయాల కల్పనలో అధికారులు వెనుకంజలో ఉన్నారని తెలిపారు. తిరుమల కాలనీలో ట్రంక్‌లైన్ పనులు నిలిచిపోయాయని వివరించారు. పెండింగ్ పనులను పూర్తిచేయడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. కార్యక్రమంలో ఎస్ఈ అశోక్‌రెడ్డి, ఈఈ రమేష్‌బాబు, డీఈఈ దామోదర్, ఏఈ నరేంద్రతేజ, బండారి భాస్కర్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : పవన్



కార్పొరేటర్‌కు సమస్యలు వివరిస్తున్న సురేందర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, నవంబర్ 24 ప్రభాతవార్త :** కాలనీలలో నెలకొన్న సమస్యలను ప్రణాళికబద్ధంగా పరిష్కరిస్తామని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ స్నేహపురికాలనీలోని సీనియర్ సిటిజన్‌భవనంలో గురువారం స్నేహపురికాలనీ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంతుల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలోని పలు సమస్యలను గురించి కార్పొరేటర్‌కు వివరించారు. సీనియర్ సిటిజన్ భవనంపై మరో అంతస్తు నిర్మించాలని, చిన్నారుల కోసం పార్కు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. కాలనీవాసుల కోరికమేరకు త్వరలో ఆయా పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపడతామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జే.లక్ష్మీకాంతరావు, స్నేహపురి సీనియర్ సిటిజన్ ఫోరమ్ కార్యదర్శి డి.సుదాకర్‌రెడ్డి పాల్గొన్నారు.